

కాళీయమర్దనుడిగా ఊరేగి..
యాదాద్రి అధ్యయనోత్సవాల్లో భాగంగా స్వామివారు చిన్ని కృష్ణుడిగా, కాళీయ మర్దనుడిగా దర్శనమిచ్చారు. - 10లో



వైభవంగా నిత్యకల్యాణం
మట్టపల్లి ఆలయంలోని శ్రీలక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. - 10లో



శోకసంద్రంలోనే తండాలు
ఒకే కుటుంబానికి చెందిన నలుగురితోపాటు బంధువు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తండాల్లో విషాదం అలుముకుంది. - 10లో

న్యూస్‌రీల్

ఎన్నికల శిక్షణకు వెళ్లిన కలెక్టర్ వెంకట్రావ్

దురాజ్‌పల్లి (సూర్యాపేట): ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎన్నికల శిక్షణకు కలెక్టర్ వెంకట్రావ్ వెళ్లారు. దీంతో అదనపు కలెక్టర్ ప్రియాంకకు ఇన్‌చార్జ్ కలెక్టర్ బాధ్యతలు అప్పగించారు. కలెక్టర్ వెంకట్రావ్ శిక్షణ ముగించుకొని విధుల్లో చేరే వరకు ఆమె ఇన్‌చార్జ్ కలెక్టర్‌గా కొనసాగనున్నారు.

ప్రజాపాలన సభల్లో పాల్గొంటాం

సూర్యాపేట: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ప్రజాపాలన సభల్లో పాల్గొని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ముందుంటామని రాజ్యసభ సభ్యుడు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్లుగా ప్రజలు అధికారం ఇస్తే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. తాము అధికారంలో లేకున్నా ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని పేర్కొన్నారు. 50 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో చేయని అభివృద్ధి పదేళ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసినట్లు మంత్రి కేటీఆర్ స్వేదపత్రం విడుదల చేశారని చెప్పారు. సమావేశంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మల్లేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపై విచారణ జరిపించాలి



మాట్లాడుతున్న కొత్తపల్లి శివకుమార్

దురాజ్‌పల్లి (సూర్యాపేట): జిల్లా కేంద్రంలోని అభివృద్ధి పనుల్లో జరిగిన అవినీతిపై కమిటీ వేసి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి పేరుతో రూ.వందల కోట్ల ప్రజాధనాన్ని వృథా చేసి, కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. పనుల్లో నాణ్యత లోపించి నాలుగు రోజుల కిందట పోస్టాఫీస్ దగ్గర రోడ్డు కుంగిపోయిందన్నారు. ట్యాంక్ బండ్ పనుల్లో కూడా నాణ్యత లోపించిందన్నారు. సమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు మట్టిపల్లి అంజయ్య, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, లక్ష్మయ్య, నర్సయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి భూక్యా రాంజీ, పద్మ, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతర పోరాటం



సూర్యాపేటలో సీపీఐ జెండా ఆవిష్కరిస్తున్న బెజవాడ వెంకటేశ్వర్లు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : దేశంలో కమ్యూనిస్టులు చేసిన పోరాట ఫలితంగానే అనేక సమస్యలు పరిష్కారమయ్యాయని, కమ్యూనిస్టులు లేని పోరాటాలను ఊహించలేమని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్ వద్ద జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా సమష్టిగా అధిగమించి పార్టీ ముందుకు సాగుతుందన్నారు. ఎన్నో ప్రజా ఉద్యమాలు నడిపి, ప్రజా సంక్షేమ బాటలో అనేక మంది నాయకులు అమరులయ్యారని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణాలిచ్చి లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన చరిత్ర సీపీఐ పార్టీదన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతల మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, నాయకులు దంతాల రాంబాబు, బొమ్మగాని శ్రీనివాస్, దొరిపెల్లి శంకర్, చామల అశోక్, నిమ్మల ప్రభాకర్ దీకొండ శ్రీనివాస్, గోపగాని రవి, ఎడల్లి శ్రీకాంత్, ఎండి పాషా, బూర సైదులు, దంతాల పద్మ రేఖ, రాము, రమేష్, మల్లికార్జున్, తాళ్ల సైదులు, వాడపల్లి వెంకన్న, నాగరాజు, నిమ్మల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యం



ప్రజాపాలన సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, పక్కన ఉత్తమ్, కోమటిరెడ్డి, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు

ఆరు గ్యారంటీల అమలుకే ప్రజా పాలన
- 28వ తేదీ నుంచి దరఖాస్తులను స్వీకరించాలి
- సన్నాహక సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు
- హాజరైన మంత్రులు వెంకట్‌రెడ్డి, ఉత్తమ్, ఎమ్మెల్యేలు




మాట్లాడుతున్న మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి

నల్లగొండ : పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. ఈ నెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు జరుగనున్న ప్రజాపాలన కార్యక్రమ సన్నాహకాల్లో భాగంగా నల్లగొండలోని ఎంఎన్‌ఆర్ కన్వెన్షన్‌లో మంగళవారం జిల్లాకు చెందిన నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామ, వార్డు సభల సందర్భంగా ఆరు గ్యారంటీలకు సంబంధించి ప్రజలు ఇచ్చే దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. దరఖాస్తులు నింపేందుకు.. స్వీకరణకు హెల్ప్ డెస్కులు, ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. రద్దీ ఎక్కువగా ఉంటే బృందాల సంఖ్య పెంచాలన్నారు.

ఆరు గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉన్నాం : మంత్రి ఉత్తమ్

రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. ప్రభుత్వ ఉద్దేశాలను నెరవేర్చాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ.పది లక్షలకు ఆరోగ్యశ్రీ పెంపు అమలు చేశామన్నారు. రూ.500కు గ్యాస్ సిలిండర్ ఇచ్చే కార్యక్రమం త్వరలో మొదలు పెడతామన్నారు. ప్రజా పాలనలో స్వీకరించే దరఖాస్తుల ఆధారంగానే ఆరు గ్యారంటీల అమలు అవుతాయని చెప్పారు. గత ప్రభుత్వంలో నీటిపారుదల శాఖలో జిల్లాకు అన్యాయం జరిగిందని పదేళ్లలో ఒక్క ఎకరాకు కూడా అదనంగా నీరందలేదన్నారు. ఈ ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తుందన్నారు. రేషన్ బియ్యం రీసైక్లింగ్ మాఫియాను కఠినంగా శిక్షిస్తామన్నారు. రేషన్ సరఫరాను ప్రక్షాళన చేస్తామన్నారు.

తెలంగాణ పునర్నిర్మాణంలో పాలు పంచుకోవాలి : మంత్రి కోమటిరెడ్డి

రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాలసీలను పేదలకు అందే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. ప్రజాపాలన సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా టెంట్లు, మంచినీటి సౌకర్యం, కుర్చీలు, ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. అధికారులు బాధ్యతాయుతంగా పని చేసి తెలంగాణ పునర్నిర్మాణంలో పాలు పంచుకోవాలన్నారు. బెల్టు షాపులు, గంజాయి అమ్మకాలపై పోలీసులు శ్రద్ధ పెట్టాలని, ఇసుక, గంజాయి, వైన్ మాఫియాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ మాట్లాడుతూ ఈ నెల 28 నుంచి జరిగే ప్రజాపాలన కార్యక్రమానికి సంబంధించి గ్రామాలు, పట్టణాల్లో 151 బృందాలను ఏర్పాటు చేశామని, సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సీహెచ్.ప్రియాంక మాట్లాడుతూ జిల్లాలో 58 టీమ్‌లు ఏర్పాటు చేసామని, దరఖాస్తుల స్వీకరణకు పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతు కె.జెండగే మాట్లాడుతూ జిల్లాలో పక్కా ఏర్పాట్లతో ప్రజా పాలన విజయవంతానికి సిద్ధంగా ఉన్నామని, మొత్తం 51 టీమ్‌లతో దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, బాలునాయక్, వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్‌రెడ్డి, మందుల సామేల్, నలమాద పద్మావతి, నల్లగొండ ఎస్పీ అపూర్వరావు, యాదాద్రి డీసీపీ రాజేష్‌చంద్ర, సూర్యాపేట ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, అదనపు కలెక్టర్లు జె.శ్రీనివాస్, భాస్కర్ రావు, వెంకట్‌రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



సన్నాహక సమావేశానికి హాజరైన ఉమ్మడి జిల్లా అధికారులు

ఇంటింటికీ ప్రజాపాలన

- ప్రతి ఇంటికీ గ్యారంటీ హామీల దరఖాస్తు అందేలా చర్యలు
- జిల్లాలో 5 మున్సిపాలిటీలు, 475 పంచాయతీలు
- ఏర్పాట్లు చేస్తున్న జిల్లా యంత్రాంగం

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రభుత్వం ప్రజాపాలన అనే ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఈ నెల 28 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డుల్లో ప్రజాపాలన సభలను ఏర్పాటు చేయనున్నారు. డిసెంబర్ 31, జనవరి 1న ప్రభుత్వ సెలవు కావడంతో ఈ రెండు రోజులు కార్యక్రమం ఉండదు.

ప్రతి కుటుంబానికి దరఖాస్తు అందేలా..

జిల్లాలో 475 పంచాయతీలతో పాటు 5 మున్సిపాలిటీల్లో ఈ కార్యక్రమం కొనసాగనుంది. ముందుగా చిన్న గ్రామపంచాయతీలను తీసుకొని ప్రతి ఇంటికీ ఒక దరఖాస్తు అందేలా చర్యలు తీసుకోనున్నారు. ఒక్కో మండలంలో రోజుకు రెండు గ్రామ పంచాయతీల్లో సమావేశాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అదే విధంగా మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా కార్యక్రమం నిర్వహించనున్నారు. తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంపీఓ, ఎంఈఓ, డిప్యూటీ తహసీల్దార్లు, టీములుగా ఏర్పడి చిన్న జీపీల్లో 4 కౌంటర్లు, మధ్యస్థ గ్రామాల్లో 8 కౌంటర్లు, పెద్ద గ్రామపంచాయతీల్లో 12 కౌంటర్లు ఏర్పాటు చేయనున్నారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండు విడతల్లో దరఖాస్తులను స్వీకరిస్తారు.

భారీగా దరఖాస్తులు వచ్చే అవకాశం

గ్యారంటీ హామీల్లోని మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత పథకాలకు సంబంధించి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. మహాలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళల నుంచి అధికంగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉంది. రైతు భరోసా కింద రైతుబంధు రాని రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు దరఖాస్తులు చేసుకోనున్నారు. ఇక గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్‌కు, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు లేని పేదలు, చేయూత పథకం కింద పింఛన్ కోసం భారీగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉంది.

మూణ్నాళ్ల ముచ్చటేనా..!



సమీకృత మార్కెట్ ఎదుట ఫుట్‌పాత్‌పై కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులు

- సమీకృత మార్కెట్‌లో కూరగాయల వ్యాపారుల దుకాణాలు ప్రారంభం
- గిరాకీ ఉండడం లేదని వారం రోజులకే బయటకు
- నిరుపయోగంగా మారిన మార్కెట్

సూర్యాపేట : వెజ్, నాన్‌వెజ్, పండ్ల దుకాణాలతో పాటు ఇతర వ్యాపారాలు ఒకే చోట కొనసాగేలా జిల్లా కేంద్రంలో జీ ప్లస్ వన్ పద్ధతిన నిర్మించిన సమీకృత మార్కెట్ భవనం మూణ్నాళ్ల ముచ్చటగా మారింది. ఆగస్టు 20 అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించిన ఈ మార్కెట్‌లో గదుల కేటాయింపునకు వ్యాపారుల నుంచి టెండర్లు స్వీకరించారు. సెప్టెంబర్‌లో దుకాణాలు కేటాయించడంతో కూరగాయల వ్యాపారులు మార్కెట్‌లో దుకాణాలు ప్రారంభించారు. ఒకేచోట అన్ని కూరగాయల దుకాణాలు ఉండడంతో గిరాకీ ఉండడం లేదని వారం రోజులకే వ్యాపారులు మార్కెట్‌ను విడిచి బయట రోడ్డుపై అమ్మకాలు ప్రారంభించారు. ఓపెన్ ప్లేస్‌లో వేర్వేరుగా షెడ్‌లను నిర్మించి ఉంటే బాగుండేదని పేర్కొంటున్నారు.

రూ.30 కోట్లతో నిర్మాణం

సూర్యాపేట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్‌తో పాటు పక్కనే ఉన్న రోడ్డుపై చాలా ఏళ్లుగా కూరగాయలు, మాంసం దుకాణాలు కొనసాగుతున్నాయి. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆరేళ్ల క్రితం పాత వ్యవసాయ మార్కెట్‌లో సమీకృత మార్కెట్ నిర్మాణం చేపట్టింది. ఆసియాలోనే ప్రతిష్టాత్మకమైన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డుగా, దేశంలోనే మొట్టమొదటి గ్రీన్ మార్కెట్ యార్డు అని చెపుతూ రూ.30 కోట్ల వ్యయంతో 6 ఎకరాల విస్తీర్ణంలో 5 బ్లాకుల్లో 300 కంటే ఎక్కువ దుకాణాలు నిర్మించారు. రైతుల కోసం ప్రత్యేకంగా బ్యాంకు, సమావేశ మందిరం, నిర్వహణ కార్యాలయం, ఏటీఎం కేంద్రం ఏర్పాటు చేసేలా నిర్మాణం చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనంలో 165 కమర్షియల్ షాపులతో పాటు వివిధ వ్యాపారులకు అనుగుణంగా ప్లాట్ ఫామ్స్ నిర్మించారు.

ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదు

“సూర్యాపేట సమీకృత మార్కెట్‌లో నిర్మించిన గదులకు టెండర్ పిలిచి వ్యాపారులకు కేటాయించాం. ప్రస్తుతం మార్కెట్ ఖాళీగా ఉండటంతో తాళం వేసి ఉంచాం. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే ఓపెన్ చేస్తాం.

– రామానుజులరెడ్డి, మున్సిపల్ కమిషనర్, సూర్యాపేట

టెండర్‌దారుల పరిస్థితి ఏంటి?

సమీకృత మార్కెట్‌లో ఏర్పాటు చేసిన సుమారు 300 దుకాణాలకు సెప్టెంబర్‌లో టెండర్ పిలిచారు. కూరగాయల వ్యాపారులు సమీకృత మార్కెట్‌కి వెళ్లడం, అక్కడ సందడిగా ఉండటంతో తమ వ్యాపారులు సాగుతాయని ఆశించిన వ్యాపారులు రూ.10 వేలు చెల్లించి టెండర్‌లో పాల్గొని దుకాణాలను దక్కించుకున్నారు. టెండర్ దారులు రెండు నెలల్లో రూ.20 వేలు అడ్వాన్స్ చెల్లించి మార్కెట్‌లోకి వెళ్లాలని మున్సిపల్ శాఖ అధికారులు నోటీసులు ఇచ్చారు. కాగా కూరగాయల వ్యాపారులు అందులోనుంచి బయటకు వచ్చారు. ప్రస్తుతం మార్కెట్‌కు తాళం వేసి ఉంది. దీంతో అడ్వాన్స్ చెల్లించాలా... టెండర్ రద్దు చేస్తారా తెలియని స్థితిలో వ్యాపారులు ఉన్నారు.

కోదాడ పీఏసీఎస్ చైర్మన్‌పై అవిశ్వాసం?

- కాంగ్రెస్ డైరెక్టర్ల సంఖ్య పెరగడంతో అవిశ్వాసం పెట్టేందుకు సన్నాహాలు

కోదాడరూరల్ : కోదాడ పీఏసీఎస్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టేందుకు పలువురు డైరెక్టర్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. వీరికి కాంగ్రెస్ పార్టీ స్థానిక అధినాయకత్వం కూడా మద్దతు తెలపడంతో వారి ఆదేశాల మేరకు అవిశ్వాసం పెట్టేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. 2025 ఫిబ్రవరి వరకు ఈ పాలకవర్గం కొనసాగనుంది. సహకార సంఘం పాలకవర్గంలో మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉన్నారు. గణపవరం, తొగర్రాయి, గుడిబండ, కోదాడ పట్టణం నుంచి ఇద్దరు చొప్పున డైరెక్టర్లు ఉండగా.. కూచిపూడి, తమ్మర, కొమరబండ, బాలాజీనగర్, శ్రీరంగాపురం నుంచి ఒకరు చొప్పున మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉన్నారు. ఎన్నికల సమయంలో కొన్ని వార్డులను బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు తమ మద్దతుదారులను ఏకగ్రీవంగా చేసుకోగా మరికొన్ని వార్డులకు ఎన్నికలు జరిగాయి. గెలుపొందిన వారితో బీఆర్‌ఎస్ మద్దతుదారుల డైరెక్టర్ల సంఖ్య 10కి, కాంగ్రెస్ డైరెక్టర్ల సంఖ్య 3 ఉండటంతో బీఆర్‌ఎస్ చైర్మన్, వైస్ చైర్మన్ పీఠాలను దక్కించుకుంది. ఇదిలా ఉండగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నిక సమయంలో తొగర్రాయి నుంచి ఇద్దరు, తమ్మర, కూచిపూడి, శ్రీరంగాపురానికి చెందిన ఐదుగురు బీఆర్‌ఎస్ డైరెక్టర్లు కాంగ్రెస్‌లో చేరడంతో వారి బలం 8 మందికి చేరింది. కాంగ్రెస్ అధినాయకత్వం డైరెక్టర్లతో నేడో, రేపో జరిపే చర్చల్లో చైర్మన్, వైస్ చైర్మన్‌ను ఎవరిని ఎన్నుకోవాలనే అంశాలు కొలిక్కి వచ్చాక సంబంధిత అధికారికి అవిశ్వాస నోటీసు అందజేయనున్నట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న ప్రస్తుత చైర్మన్.. ఈ అవిశ్వాసానికి ఎవరూ మద్దతు తెలపకుండా ఆపేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు సమాచారం.

రైతుల ఆశలపై నీళ్లు

అన్నదాతలకు కలిసిరాని కాలం
- వర్షాభావంతో పంటల సాగుపై తీవ్ర ప్రభావం
- సాగర్ ఆయకట్టులో తగ్గిన వరిసాగు
- దిగుబడి రాక, మద్దతు ధర లేక నష్టపోయిన పత్తి రైతులు
- దీనికితోడు రైతుబంధు అందక, రుణమాఫీ కాక ఇబ్బందులు

2023 రివైండ్

భానుపురి (సూర్యాపేట) : వర్షాభావ పరిస్థితుల కారణంగా జిల్లా వ్యాప్తంగా ఈ సంవత్సరం పంటలు సాగు చేసిన రైతులకు నిరాశే మిగిలింది. ప్రధానంగా సాగర్ ఆయకట్టులో ఆశించినంత వరి సాగు జరగలేదు. పదేళ్ల కాలంలో ఎన్నడూ లేనివిధంగా సాగర్ ఆయకట్టు పరిధిలో ఈ ఏడాది వర్షాభావంతో అక్కడి రైతులు ఇబ్బందులు పడ్డారు. ఈ వానాకాలంలో 6,32,280 ఎకరాల్లో పంటలు సాగవుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అంచనా వేయగా 6,12,370 ఎకరాల్లో సాగు చేశారు. అంచనాకు సుమారు 20వేల ఎకరాల వరకు తక్కువగా నమోదైంది. ఇక పత్తి నమ్ముకున్న వారికి నిరాశే మిగిలింది. పూత, కాయ దశలో సరైన వర్షాల లేక పత్తి దిగుబడి సగానికి తగ్గింది. కాగా.. గత యాసంగిలో తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల పరిధిలో అకాల వర్షాలతో కొంతమేర ఈ పంట దెబ్బతినడం మినహా ఇతర చీడపీడల బెడద తక్కువగానే ఉండడంతో రైతులకు కొంత మేర ఆదాయం వచ్చింది.



ఎదుగుదల లోపించిన పత్తిచేను



వానాకాలంలో సాగైన వరి చేను

గత యాసంగి సీజన్‌లో..

జిల్లాలో గత యాసంగి సీజన్‌లో 4,63,000 ఎకరాల్లో వరిసాగు కాగా.. అకాల వర్షాల కారణంగా 5,400 ఎకరాల్లో నష్టం వాటిల్లింది. ఇక వానాకాలంలో వరి పంటను 4,30,000 ఎకరాల్లో రైతులు సాగు చేశారు. పత్తిని 97,320 ఎకరాల మాత్రమే పండించగా ఇతర పంటల సాగు అంతంత మాత్రంగానే ఉంది.

సాగర్ ఆయకట్టులో నీటి ఇక్కట్లు..

ప్రతి ఏటా ఈ ఆయకట్టు కింద 1,90,000 ఎకరాల్లో వరి పంట సాగవుతూ వస్తుంది. గత యాసంగి నీటి తిప్పలు లేనప్పటికీ వర్షభావ పరిస్థితుల కారణంగా వానాకాలం సీజన్ మొత్తంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి చుక్క వరద నీరు చేరలేదు. దీంతో ఈ ఆయకట్టు పరిధిలో దాదాపు 30 వేల ఎకరాల వరకు తక్కువగా పంటల సాగు జరిగింది. అయితే బోరు బావులు, మూసి, ఎస్సారెస్పీ ఆయకట్టులో సన్న రకాలను సాగుచేసిన రైతులకు మద్దతు ధర పెరిగి కొంత మేలు జరిగింది.

పూర్తిస్థాయిలో అందని రుణమాఫీ

ఎన్నికల ఏడాది కావడంతో జిల్లాలోని రైతాంగం రుణమాఫీ అవుతుందని భావించారు. జిల్లాలో 2.19 లక్షల మంది రుణమాఫీకి అర్హులు కాగా విడతల వారీగా రుణమాఫీ చేశారు. గతంలోనే రూ.52వేల వరకు రుణాలు ఉన్నవారికి మాఫీ కాగా.. ఎన్నికలకు ముందు లక్ష వరకు ఉన్న రుణాలను మాఫీ చేసేందుకు విడతల వారీగా నిధులు జమచేస్తూ వచ్చింది. అయితే ఎన్నికల కోడ్ రావడంతో జిల్లాలో ఇంకా 70వేల మంది రైతులు రుణమాఫీ కాకుండా మిగిలిపోయారు.

పత్తి దిగుబడులు లేక..

జిల్లాలో వరి తర్వాత రైతులు సాగు చేసేది పత్తి పంట. దాదాపు 97,320 ఎకరాల్లో పత్తి సాగు చేసిన రైతాంగానికి గత రెండేళ్లుగా కలిసి రావడం లేదు. ఈ ఏడాది కూడా రైతులకు అప్పులనే మిగిల్చింది. ఈ ఏడాది ఆరంభంలో సరైన వర్షాలు లేకపోవడంతో పత్తి చేలు పెరగలేదు. దీంతో దిగుబడి తగ్గిపోయింది. ధర రూ.7వేలు కూడా లేకపోవడంతో పంట సాగుకు అయిన పెట్టుబడి వెళ్లని పరిస్థితి నెలకొంది. చాలామంది రైతులు రానున్న రోజుల్లో ధర పెరుగుతుందన్న ఆశతో తమ ఇళ్లలోనే నిల్వ చేసుకుంటున్నారు. ఇక అప్పుల భారం మోయలేని రైతులు చేసేదేమీ లేక తక్కువ ధరకే అమ్ముకుంటున్నారు.

రెండో విడత రైతుబంధు అందలే..

జిల్లాలో 2.96 లక్షల మందికి రైతుబంధు సొమ్ము ఏడాదికి రెండు విడతలుగా రూ.10వేలు అందుతోంది. ఈ ఏడాది మొదటి విడత నిధులు రూ.309 కోట్లు జమకాగా.. ఎన్నికల నేపథ్యంలో రెండవ విడత పంపిణీకి బ్రేక్ పడింది. కొత్తగా వచ్చిన ప్రభుత్వం జిల్లాలో అరెకరం వరకు భూమి ఉన్న 42వేల మంది రైతులకు రైతుబంధు నిధులు జమచేసింది. ఆపై భూమి ఉన్న వారికి జమ కాకపోవడంతో తీవ్ర నిరాశలో ఉన్నారు. ప్రభుత్వ పథకాల నిధులు పూర్తిస్థాయిలో అందక పోగా.. ఆరుగాలం కష్టించి రైతులకు కేవలం వరి తప్ప మరి ఏ ఇతర పంటల సాగులోనూ లాభపడలేదని పేర్కొంటున్నారు.

పంటల సాగు వివరాలు (ఎకరాల్లో)

పంట రకం	గత యాసంగి	వానాకాలం
పత్తి	19	97,320
వరి	4,63,687	4,47,392
కంది	5	2,368
మొక్కజొన్న	392	12
జొన్న	456	-
పెసర	92	1,254
వేరుశనగ	690	7,32
చెరుకు	238	3,80
ఇతర పంటలు	441	62,912
మొత్తం	4,66,020	6,12,370

“ ఈ యేడు పత్తి దిగుబడి లేదు



ఈ ఏడాది పత్తి సాగు చేసి తిప్పలు పడుతున్నాం. ఇంత వరకు పెట్టిన పెట్టుబడి రాలేదు. మొదట్లో ఎడతెరిపి లేని వర్షాలు, తర్వాత చినుకు కూడా పడకపోవడంతో చేను పెరగలేదు. పత్తి ఎకరానికి 4క్వింటాలు కూడా రాలేదు. ప్రస్తుతం ధర లేకపోవడం, పెరుగుతుందన్న ఆశతో ఇంటిలోనే నిల్వ ఉంచాను.

– కడపర్తి శ్రీను, రైతు, ఆత్మకూర్ (ఎస్)

“ పెట్టుబడులకు ఇబ్బందిగా మారింది



యాసంగి పంట సాగు మొదలుపెట్టాం. పెట్టుబడులకు ఇబ్బందిగా మారింది. గతంలో మాదిరిగా రైతుబంధు ఇవ్వాలి. నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుబంధు ఇస్తున్నమని చెప్పింది. కానీ ఇంతవరకు డబ్బులు పడలేదు. వెంటనే నిధులు జమచేసి రైతులను ఆదుకోవాలి.

– ఉప్పుల మల్లయ్య, రైతు

క్లుప్తంగా

వివిధ కేసుల్లో పలువురికి జరిమానా

హుజూర్‌నగర్ : మద్యం సేవించి వాహనాలు నడపడం.. పేకాడ ఆడుతూ పోలీసులకు పట్టుబడం.. ఘర్షణలు తదితర కేసుల్లో పలువురికి రూ.70,500ల జరిమానా విధిస్తూ హుజూర్‌నగర్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్ మంగళవారం తీర్పు వెలువరించారు. ఒక్క రోజులోనే 60 కేసుల్లోని నిందితులను న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. వారు తమ నేరాలను అంగీకరించడంతో న్యాయమూర్తి జరిమానా విధించారు. జరిమానా డబ్బులు ప్రభుత్వ ఖజానాలో జమ చేయాలని జడ్జి తీర్పుల్లో పేర్కొన్నారు.




నల్లగొండలో జరిగిన ప్రజాపాలన సన్నాహక సమావేశానికి వచ్చిన జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలకు స్వాగతం పలుకుతున్న నల్లగొండ ఇంచార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, సూర్యాపేట ఇంచార్జి కలెక్టర్ ప్రియాంక



జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి



హాజరైన ఎమ్మెల్యేలు జయవీర్ రెడ్డి, అనిల్‌కుమార్ రెడ్డి, బీఎల్ఆర్, బాలునాయక్, వేముల వీరేశం తదితరులు




జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుతో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాటామంతి



మూలమలుపుల వద్ద తరచూ ప్రమాదాలు

- నిడమనూరు మండలంలో 8 కి.మీ దూరంలోనే 9మలుపులు
- రహదారిని విస్తరించినా ఆగని ప్రమాదాలు
- పుష్కర కాలం క్రితం బొక్కమంతులపహాడ్ సమీపంలో 14మంది బలి
- తాజాగా ఆరుగురి మృతితో హడలిపోతున్న ప్రయాణికులు

నిడమనూరు : రహదారి మూలమలుపులు ప్రయాణికులను కబళించేస్తున్నాయి. వాహనాల రద్దీ పెరగడంతో కేంద్ర ప్రభుత్వం కోదాడ–జడ్చర్ల రోడ్డును జాతీయ రహదారి–167గా అభివృద్ధి చేసింది. అయినా, ప్రమాదాలకు అడ్డుకట్ట పడడం లేదు. నిడమనూరు మండలం మీదుగా వెళ్లే ఈ రహదారిపై కేవలం 8 కి.మీ దూరంలోనే ఉన్న బొక్కమంతులపహాడ్–వేంపాడ్–వెంగన్నగూడెం స్టేజీల మధ్య 9 మూలమలుపులు ఉన్నాయి. తాజాగా, మండలంలోని వేంపాడ్, మూడో నంబర్ కెనాల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాలతో ఈ రహదారి గుండా వాహనదారులు ప్రయాణించాలంటేనే హడలిపోతున్నారు.

పుష్కర కాలం క్రితం 14మంది మృతి..

- 2012 జూలై 24న దేవరకొండ నుంచి మిర్యాలగూడ వైపు వెళ్తున్న లారీ నిడమనూరు మండలంలోని బొక్కమంతులపహాడ్ సమీపంలో జీవాలను తప్పించబోయి అదుపు తప్పి రోడ్డు పక్కన పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో 14మంది మృతిచెందగా మరో 23మంది గాయపడ్డారు.
- బొక్కమంతులపహాడ్ సమీపంలోనే గతంలో మిర్యాలగూడ నుంచి దేవరకొండ వైపు సిమెంట్ లోడ్‌తో వెళ్తున్న లారీ అదుపు తప్పి కాలువలో పడిపోయింది. ఈ ప్రమాదంలో జీవాలను కొని విక్రయించే వ్యాపారులు ఆరుగురు సిమెంట్ బస్తాల కింద పడి విగతజీవులుగా మారారు.
- 1997లో వేంపాడ్ స్టేజీ సమీపంలో మూలమలుపు వద్ద ఖమ్మం నుంచి సాగర్‌కు వెళ్తున్న స్కూల్ పిల్లల జీపును ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టిన ఘటనలో నలుగురు బాలికలు మృతిచెందగా మరికొంత మంది గాయాలపాలయ్యారు.
- అంతేకాకుండా ఇదే రోడ్డులో గతంలో ఇరుకు వంతెనలు, రోడ్డుపై వాహనాల రద్దీ కారణంగా ఒకరిద్దరు రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందిన ఘటనలు అధికంగానే ఉన్నాయి.



బొక్కమంతులపహాడ్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగిన తర్వాత బారికేడ్లను ఏర్పాటు చేస్తున్న పోలీసులు (ఫైల్)

కొన్ని చోట్ల డివైడర్లు లేక..

కేంద్ర ప్రభుత్వం కోదాడ–జడ్చర్ల రోడ్డును జాతీయ రహదారి–167గా అభివృద్ధి చేసింది. రోడ్డు విశాలంగా ఉందని వాహనదారులు స్పీడుగా వెళ్తుండడం, కొన్ని చోట్ల డివైడర్లు లేకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఆదివారం రాత్రి, సోమవారం తెల్లవారుజామున వేంపాడ్ స్టేజీ వద్ద, మూడో నంబర్ కెనాల్ సమీపంలో రోడ్డుపై డివైడర్లు లేకపోవడంతోనే ప్రమాదాలు జరిగినట్లు తెలుస్తోంది. రోడ్డుకు ఇరువైపులా గ్రామాలు ఉన్న చోట డివైడర్లు ఏర్పాటు చేశారు. కొన్ని చోట్ల గ్రామాలు రోడ్డుకు దూరంగా ఉండడంతో డివైడర్లను ఏర్పాటు చేయలేదు. జాతీయ రహదారి కావడం వల్ల ప్రమాదాలు జరిగిన చోట్లలో రోడ్డుపై ఎలాంటి బారికేడ్లు ఏర్పాటు చేయలేమని పోలీసులు చెబుతున్నారు.

‘వెంకటయ్య బావి’ నవల ఆవిష్కరణ



వెంకటయ్య బావి నవలను ఆవిష్కరిస్తున్న నందిని సిధారెడ్డి తదితరులు

హైదరాబాద్(లక్డీకాపూల్): వెంకటయ్య బావి నవలతో సాహిత్యంలో మూడు ప్రక్రియల్లో దాసరి మోహన్ సాధన చేస్తున్నారని నందిని సిధారెడ్డి అన్నారు. తెలంగాణ రచయితల సంఘం జంట నగరాల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన నవలను ఆవిష్కరించి మాట్లాడారు. దండెం, అల్మారా కవితల సంపుటి, రాళ్ల కుచ్చె కథా సంపుటి రచించిన దాసరి సరికొత్త ఆవిష్కరణలు చేస్తున్నారన్నారు. మోహన్ తన నవలను అక్షర కౌముది సంస్థకు అంకితం చేయడం అభినందనీయమన్నారు. జంట నగరాల అధ్యక్షుడు కందుకూరి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత రూప్‌కుమార్ డబ్బీకార్ పుస్తక పరిచయం చేశారు. కాంచనపల్లి గోవర్ధనరావు, పొత్తూరి సుబ్బారావు, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు నాళేశ్వరం శంకరం, రమాదేవి కులకర్ణి, బెల్లంకొండ సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

కోదాడరూరల్ : తాళం వేసిన ఇంట్లో దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఈ సంఘటన కోదాడ పట్టణ పరిధిలోని శ్రీమన్నారాయణ కాలనీలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీమన్నారాయణ కాలనీలో నివాసం ఉండే మిర్యాల నాగేశ్వరరావు ఈ నెల 23న ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి జగ్గయ్యపేట బంధువుల ఇంటికి వెళ్లాడు. మంగళవారం ఉదయం వచ్చి చేసేవరకు తాళం పగులకొట్టి ఇంట్లో ఉన్న ఐదు తులాల బంగారం, రూ.2.50లక్షల నగదు మాయమైనట్లు గుర్తించారు. ఈ సంఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ రామాంజనేయులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రాణం తీసిన చేపల వల

- చెరువులో కాళ్లకు వల చిక్కుకోవడంతో నీటమునిగి మృతి



శ్రీ రాములు (ఫైల్)

వలిగొండ : చేపల వల ఓ వ్యక్తి ప్రాణం తీసింది. చెరువులో చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు కాళ్లకు చుట్టుకోవడంతో నీట మునిగి మృతిచెందాడు. వలిగొండ మండల పరిధిలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. వలిగొండ మండలం గోకారం గ్రామానికి చెందిన పబ్బు శ్రీరాములు (65) వృత్తి రీత్యా చేపలు పట్టుకొని జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం ఉదయం గ్రామంలోని మల్లసముద్రం కుంటలో చేపల పట్టడానికి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు రెండు రోజుల పాటు మల్లసముద్రం పరిసరాలు, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. మంగళవారం మల్లసముద్రం కుంటకు వెళ్లి అందులో వేసి ఉన్న వలను లాగడంతో శ్రీరాములు విగతజీవుడిగా కనిపించాడు. పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ప్రభాకర్ తెలిపారు.

లునారెస్ అనలాగ్ ఆస్ట్రోనాట్ మిషన్‌కు ఎంపిక



మోహనసాయి

హుజూర్‌నగర్: పోలాండ్ దేశంలో జరిగే లునారెస్ అనలాగ్ ఆస్ట్రోనాట్ మిషన్‌కు భారతదేశం తరఫున హుజూర్‌గనర్ పట్టణానికి చెందిన ఆకుల మోహనసాయి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా మంగళవారం మోహనసాయి విలేకరులతో మాట్లాడుతూ.. లునారెస్ రీసెర్చ్ స్టేషన్ అనేది పోలాండ్‌లోని పోస్ట్ మిలిటరీ విమానాశ్రయంలో ఉందని, ఈ స్టేషన్‌లో అనలాగ్ ఆస్ట్రోనాట్లు బాహ్య ప్రపంచం నుంచి పూర్తిగా వేరు చేయబడతారని, ఛాంబర్ లోపల 15రోజుల పాటు వారి శరీర ధర్మం, మనస్తత్వ శాస్త్రం, మరికొన్ని సాంకేతిక పరీక్షలను నిశితంగా పరిశీలిస్తారని తెలిపాడు. మోహనసాయి ముంబైలోని అమిటీ యూనివర్సిటీలో మాస్టర్స్ (ఆస్ట్రోబయాలజీ అండ్ స్పేస్ సైన్స్) చదువుతున్నాడు. భారతదేశంలోనే ఈ కోర్సును తొలిసారిగా 2023లో ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ కోర్సుకు సంబంధించి ఫస్ట్ బ్యాచ్‌లో 9మంది విద్యార్థులు ఉండగా.. తెలంగాణ నుంచి మోహనసాయి మాత్రమే ఉన్నారు. ఇలాంటి ఆస్ట్రోనాట్ మిషన్లలో పాల్గొంటున్న తనకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ఆర్థికసాయం అందించాలని మోహనసాయి కోరుతున్నాడు. మోహనసాయి ఎంపిక పట్ల తల్లిదండ్రులు శ్రీనివాస్ నాగజ్యోతి, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మెడికో మృతి



సాయితేజ (ఫైల్)

చిట్యాల: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మెడికో మృతిచెందాడు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన బిరుదు సాయితేజ(20) నార్కట్‌పల్లి కామినేని మెడికల్ కాలేజీలో బీడీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. సాయితేజ తనతో కలిసి చదువుకుంటున్న యశస్వీతో కలిసి సోమవారం ఉదయం బైక్‌పై యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి వెళ్లి మధ్యాహ్నం తిరుగు ప్రయాణమయ్యారు. మార్గమధ్యలో చిట్యాల వద్దకు రాగానే వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను భువనగిరి వైపునకు వెళ్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా పడిన సాయితేజ, యశస్వీని పోలీసులు నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తరలించారు. సాయితేజ పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతిచెందాడు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్‌ఐ ఇరుగు రవి తెలిపారు.

పురుగుల మందు తాగి బలవన్మరణం

నల్లగొండ క్రైం : పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నల్లగొండ పట్టణ సమీపంలోని పానగల్‌కు చెందిన లోకనబోయిన భిక్షపతి(56) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల సోదరుల మధ్య 70గుంటల భూమి విషయంలో తగాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మనస్తాపానికి గురైన భిక్షపత్తి మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. బయటికి వెళ్లిన భార్య పద్మ కాసేపటికి తిరిగి రాగా భిక్షపతి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. దీంతో ఆమె ఇరుగు పొరుగు వారి సహాయంతో భిక్షపతిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ ఎస్‌ఐ నాగరాజు తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం వివరాలు లభ్యం

- మృతుడు భువనగిరిలోని హనుమాన్ వాడ వాసి

భువనగిరి క్రైం : మండల పరిధిలోని భువనగిరి–పగిడిపల్లి రైల్వేస్టేషన్‌ల మధ్య పట్టాలపై సోమవారం లభ్యమైన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం వివరాలు తెలిశాయి. మృతుడి చేతిపై ఉన్న పచ్చబొట్టు ఆధారంగా భువనగిరి పట్టణంలోని హనుమాన్ వాడ వాసి గంగబోయిన మల్లయ్య(55)గా గుర్తించారు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించే మల్లయ్య కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. తీసుకున్న అప్పులు చెల్లించాలని ఒత్తిడి పెరగడంతో మద్యానికి బానిసగా మారాడు. అప్పుల బాధతోనే గుర్తుతెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుని ఉంటాడని భావిస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమారుడు చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

PLOT FOR SALE

■ Banjara Hills, Road No. 3, 200 Sq.yards Open Plot. (Size: 40'x45') N/F, Reg. Document. U.L.C.N.O.C. Near Kalyani Mandapam. Mr. Khaja. PH: 8639447160. [HA-1034]

Services

BUSINESS OFFER

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషీన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 9310515624, 8800496710 [H-42904]

Wanted

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మెసేజ్‌లు పంపిస్తూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 7702518530, 8019341329. [M-1167569]

■ 7th, 10th, INTER చదివిన స్త్రీ/పులు మా సంస్థలో పని చేయుటకు వెంటనే కావలెను. జీతం: 14వేలు+6వేలుDA+ఫ్రీ రూం, నో ఫీజు. నల్గొండ. 9963280512. [L-822275]

■ సాయి కృష్ణా షాపింగ్ మాల్ SPT మార్కెట్ రోడ్ నల్లగొండలో పనిచేయుటకు సేల్స్‌మెన్స్, హెల్పర్స్ మార్కెటింగ్‌కు, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. సెల్ : 9848343290, 8008744242 [YA-1669]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1167574]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను,పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ. 18 K. ఫోన్: 9640258899 / 9640468899. [H-793668]

■ ప్రముఖ హోమ్‌కేర్ సర్వీసెస్ హైదరాబాద్ లో వృద్ధులకు,పేషెంట్లకు సేవచేయుటకు, బేబీకేర్, ఇంటి/వంటపనికి స్త్రీ/పు కా॥. జీ: 17,000-25000/-రూం+భో॥ఫ్రీ. ఫోన్: 9390343765 [H-788117]

ప్రకటన కొరంత! స్పందన కొండంత!!
సాక్షి క్లాసిఫైడ్స్
ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
నాలుగు లైన్లకు రూ. :220/-
అదనపు లైనుకు రూ.: 50/-
నల్లగొండ : 9912220737, 9010080143, 9010002038
మిర్యాలగూడ : 9666021744
ఎకరొబుల్ : 9010178203
సూర్యాపేట : 9912220740, 9010038110
కోదాడ : 9010046033
భువనగిరి : 9010073592

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించి చదివి పాఠకులు ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్ – కోడ్: 05172
2వ అంతస్తు, TSRTC బిల్డింగ్, కమ్యూటర్స్ అమెనిటి సెంటర్, కోఠి, హైదరాబాద్-500 095.
ల్యాండ్ లైన్ నం. (ఆఫీస్): 040-24651352, ఇ-మెయిల్ ఐడి: sbi.05172@sbi.co.in

చరస్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)తో చదవబడు నిబంధనల క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

[illegible] తేదీ: 22-11-2021 నాటికి రూ. 6,24,91,070/- [illegible] తేదీ: 23-11-2021 నుండి [illegible] సర్వే నెం.214, 1&2, శ్రీనివాసనగర్, [illegible] 1) శ్రీ [illegible] 2) శ్రీ [illegible] 3) శ్రీమతి [illegible] 4) శ్రీమతి [illegible] 5) శ్రీమతి [illegible] 6) శ్రీమతి [illegible] తేది: 31-01-2024/16-01-2024న అమ్మబడును. [illegible] డోర్ నెం. 6-14 & 6-15, శ్రీనివాసనగర్, [illegible] గ్రామము, మిర్యాలగూడ మండలం, నల్గొండ జిల్లా.

పైన తెలిపిన రాశుల్లు మొత్తము ఏదైనా ఉన్నచో వాటితో స్థిరాస్తి యొక్క సంక్షిప్త వివరణ

ఆస్తి-1, ID: SBIN778140284651 : సర్వే నెం. 214/1, 214/2, డోర్ నెం. 6-307/1, శ్రీనివాసనగర్, [illegible] గ్రామము, మిర్యాలగూడ మండలం, నల్గొండ జిల్లాలో [illegible] 4.20 గుంటలు [illegible] సేల్ డీడ్ నెం. 1760/1999 తేదీ 04.06.1999 [illegible]

రిజర్వు ధర: రూ. 3,59,00,000/-, బయానా: రూ. 35,90,000/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 5,00,000/-

ఆస్తి-2, ID: SBIN77814028465 : సర్వే నెం. 222లో గల 1251 చ.అ.ల ప్లింత్ ఏరియాలో 605 [illegible] డోర్ నెం. 6-3, శ్రీనివాస్ నగర్, [illegible] గ్రామము, మిర్యాలగూడ మండలం, నల్గొండ జిల్లాలో [illegible] తేదీ 03-06-2016 నాటి 4624/2016 సేల్ డీడ్ [illegible]

రిజర్వు ధర: రూ. 4,50,00,000/-, బయానా: రూ. 4,50,000/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 50,000/-

ఆస్తి-3, ID: SBIN77814021390 : సర్వే నెం. 222లో గల 783 చ.అ.ల ప్లింత్ ఏరియాలో 484 [illegible] డోర్ నెం. 6-5/2, శ్రీనివాస్ నగర్, [illegible] గ్రామము, మిర్యాలగూడ మండలం, నల్గొండ జిల్లాలో [illegible] తేదీ 03-06-2016 నాటి 4619/2016 సేల్ డీడ్ [illegible]

రిజర్వు ధర: రూ. 38,00,000/-, బయానా: రూ. 3,80,000/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 25,000/-

పైన పేర్కొన్న ఆస్తుల వేలం తేదీ: 31-01-2024, వేలం సమయం: ఉ. 10.00 గం॥ల నుండి మ. 1.00 గం॥ వరకు,

చరాస్తుల యొక్క సంక్షిప్త వివరణ

1) Property ID: SBIN78303663104, Milk Tanker with Ashok Leyland Chasis with RC No. TS05 UC7774
రిజర్వు ధర: రూ. 11,00,000/-, బయానా: రూ. 1,10,000/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 20,000/-

2) Property ID: SBIN78303663105, Milk Tanker with Ashok Leyland Chasis with RC No. TS05 UC 7772
రిజర్వు ధర: రూ. 10,00,000/-, బయానా: రూ. 1,00,000/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 20,000/-

3) Property ID: SBIN78303663106, Goods Carrier with Bharat Benz Chasis with RC No. TS05 UC 7771
రిజర్వు ధర: రూ. 5,00,000/-, బయానా: రూ. 50,000/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-

4) Property ID: SBIN78303663107, Goods Carrier with Bharat Benz Chasis with RC No. TS05 UC 7773
రిజర్వు ధర: రూ. 4,00,000/-, బయానా: రూ. 40,000/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-

పైన పేర్కొన్న వాహనముల వేలం తేదీ: 16-01-2024, వేలం సమయం: ఉ. 10.00 గం॥ల నుండి మ. 12.00 గం॥ వరకు,

1. అధీకృత అధికారి వద్ద గల సమాచారం & వివరముల ప్రకారం సదరు ఆస్తి పై ఎటువంటి ఎన్‌కంబరెన్స్‌లు లేవు. అయినను ఆసక్తిగల బిడ్డర్లు స్వయంగా ఎన్‌కంబరెన్స్‌లు, వేలం వేయు ఆస్తి యొక్క టైటిల్ & క్లైమ్‌లు/ హక్కులు/ బకాయిలు/ ఆస్తికి సంబంధించిన వాటి గురించి బిడ్ సమర్పణకు ముందు తెలుసుకోవలెను. [illegible] అధీకృత అధికారి, శ్రీ డి.ఎ. సురేష్ ఆత్రేయ, 9440201771, 73866 23173 మరియు బ్యాంక్ అప్రూవ్డ్ సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ ఎమ్ఎస్‌టిసి లిమిటెడ్ యొక్క వెబ్‌పోర్టల్: https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp హెల్ప్ లైన్ +91-033-40645207, 40609118, 40645316, 22831002, 22891401, 22891005, 22901004, 22895064, ఇ-మెయిల్ ఐడి:helpdesk@mstcindia.co.in వారిని సంప్రదించవచ్చును. 2. [illegible] 3. ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు MSTC నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. [illegible] 4. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. [illegible] TDS [illegible] 5. అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్ : (a)"http://www.sbi.co.in" (b) https://ibapi.in లో సంప్రదించండి.

తేది : 26-12-2023, ప్రదేశము : హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, SBI, SARB, కోఠి, హైదరాబాద్